
వి. చంద్రశేఖర ఆజాద్
ఫ్యామిలీ ఫోటో

2008 సి.పి. బ్రౌన్ ఎకాడమి - 'నవ్య' వార పత్రిక పోటీల్లో
తృతీయ బహుమతి పొందిన నవల

# ఫ్యామిలీ ఫొటో

(సి.పి. బ్రౌన్ ఎకాడమి ఆర్థిక సహాయంతో ప్రచురితం)

**పి. చంద్రశేఖర అజాద్**


**ఫ్యామిలీ ఫొటో**
**పి. చంద్రశేఖర అజాద్ నవల**

ప్రచురణ నెం. 1


అన్ని హక్కులు రచయితవి


ప్రథమ ముద్రణ : జనవరి 2011

వెల : రూ. 100/-
*సంపాదకుడు : **తాతా రమేశ్‌బాబు***

*డి.టి.పి. : **తాతా జానకి,*** సెల్ : 9441518715

ప్రచురణ:
A.R. Books,
14/161-2, స్టేషన్ రోడ్, గుడివాడ - 521 301.
సెల్ : 9441518715, email : rbtata60@gmail.com

ముద్రణ : లావణ్య ఆఫ్‌సెట్ ప్రెస్,
అరండల్ పేట, విజయవాడ.



*రచయిత చిరునామా :*
email : chazadp@rediffmail.com
ఫ్లాట్ నెం. 101, సాయి రెసిడెన్సీ,
సంగీత్ నగర్, కూకట్‌పల్లి,
హైదరాబాద్ - 500 072.

# సాహితీ స్రవంతి

## ద్విమాస పత్రిక

### గౌరవ సంపాదకులు: శ్రీరమణ

భాష, సాహిత్యం, లిపి, మన సంస్కృతీ సంప్రదాయాల సమాహారంగా – ప్రాచీనం నుంచి ఆధునికం వరకూ మారుతున్న రచనాశైలిని సరళిని విశ్లేషించే ప్రముఖుల వ్యాసాలతో – కథాకస్తూరి, నవపారిజాతం, అలనాటి కవిత లాటి శీర్షికలతో – కొత్తపాతల మేలుకలయికగా చిక్కని కలనేతతో వెలువడుతున్న వినూత్న పత్రిక.





**చందా: 1 సం॥ ₹ 180; 2 సం॥ ₹ 350; 3 సం॥ ₹ 500**

---

**చందా MO/DD ద్వారా పంపవచ్చు**

## సి.పి. బ్రౌన్ అకాడమి

53, నాగార్జున హిల్స్, పంజగుట్ట, హైదరాబాద్ 500082.

ఫోన్: 040–23423188, 23430448/49/50

www.cpbrownacademy.org

## సి.పి. బ్రౌన్ అకాడమి

తెలుగు భాష, సంస్కృతీ వికాసాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో సి.పి. బ్రౌన్ అకాడమి స్థాపించబడింది.

ముఖ్య కార్యక్రమాలు:

- ❖ తెలుగు వారి పిల్లలకు తమ భాషా, సాహిత్య, సాంస్కృతిక వారసత్వ వైభవాన్ని తెలియజెప్పి, వారు తెలుగు భాషాజ్ఞానం పెంచుకొనేందుకు సులభమయిన సరళమయిన బోధనా ప్రణాళికలు ఏర్పరచడం.
- ❖ తెలుగులో మంచి సాహిత్యాన్ని అందించగల రచయితలను ప్రోత్సహించటం; మంచి పుస్తకాలను ప్రచురించడం.
- ❖ తెలుగు భాషలో ఉన్న పుస్తకాలను, పత్రికలనూ, పరిశోధన గ్రంథాలనూ సేకరించి 'డిజిటైజ్' చేయటం.
- ❖ తెలుగు భాషను వాడుకలో ఉన్న పరభాషా పదాలతో సుసంపన్నం చేసే 'కొత్త తెలుగు' ఉద్యమాన్ని ప్రారంభించి, ప్రోత్సహించడం.
- ❖ 'సాహితీ స్రవంతి' అనే ద్విమాస సాహిత్య పత్రికను ప్రచురించడం.
- ❖ తెలుగు సాహిత్యం లేక భాషకు తమ జీవిత కాలంలో ఎనలేని సేవ చేసిన ప్రముఖులను "తెలుగు భారతి పురస్కారం" (రెండున్నర లక్షల రూపాయల నగదు బహుమతి బంగారు పతకం, సన్మాన పత్రం) తో సత్కరించడం.

అకాడమి ఆశయ సాధనలో సహకరించేందుకు, ప్రముఖ సాహితీవేత్తలు సభ్యులుగా ఒక సలహా మండలి కూడా ఏర్పరచటమయినది.

# చి॥ సాన్వి అజాద్ కి

**కృతజ్ఞతలు :**

*సి.పి. బ్రౌన్ ఎకాడమి – 'నవ్య' వార పత్రిక సంపాదకులకు,*

*ఈ నవలకు ప్రేరణ చి॥ సాన్వి అజాద్ కి*

*నా శ్రీమతి పి. జానకి కి,*

*నా కుమారుడు స్పందన్ కి,*

*నా చిన్ననాటి స్నేహితులకి,*

*ఈ నవల మీద స్పందన తెలియజేసిన పాఠకులకు, రచయిత (త్రు)లకి*

***– చంద్రశేఖర్ అజాద్ పి.***

**కుటుంబరావు**

సాన్వి

ఓ ఆనందం! ఓ ప్రశ్న! ఆరు దశాబ్దాల తర్వాత ఓ చిన్న సంభాషణతో తేనె తుట్టెను కదిపింది. నేను మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు పుట్టాను. ఇంతకూ నేనెవరిని? ఇలాంటి అనుమానం యీ ఆరు పదుల సంవత్సరాల్లో అనేక సార్లు వచ్చింది. ఎప్పటికప్పుడు ఏవేవో సమాధానాలు దొరికాయి.

అవన్నీ ఆ సమయంలో కాస్త ఓదార్పునిచ్చాయి.

ఎప్పటికప్పుడు ప్రశ్నల పరంపర వెంటాడుతూనే వుంది.

సమాధానాల వెల్లువ కూడా!

కొన్ని సందర్భాలలో కదలిక!

రకరకాల భావావేశాలకు లోనయ్యాను.

ఎవరి మీదో కొన్నాళ్లు యుద్ధం చేశాను.

ఆ తర్వాత విరామం.

ఇప్పుడు మౌనం!

మనం అన్ని చేయగలము అనే అహంకారమో అతి విశ్వాసమో తెలియని దశ నుంచి నిశబ్దాన్ని, నిర్వికారతను బతుకులో భాగం చేసుకోవటం!

ఇది నా ఒక్కడి సమస్య కాదు.

నేను చూసిన, నేను చూస్తున్న ఎందరెందరో అనుభవం.

మనం నిరంతర చర్చలు చేయటం, ప్రేక్షకులుగా చూస్తుండడంలోని ఆనందాల్ని అనుభవానికి తెచ్చుకోవటం అనే ముగింపుకి వస్తున్న దశలో యీ ప్రశ్న! మనం ఏమీ చేయలేకపోవడం నిజమే కావచ్చు

సాన్విలా ఓ ప్రశ్న వేయలేమా?

ఈ సమాజానికి కాకపోవచ్చు.

కనీసం నా కుటుంబానికి!

* * *

సాన్వి నా మనవరాలు.

తనకి మూడున్నర సంవత్సరాలు. హైదరాబాదు నగరంలో 'భారతి' విద్యాలయంలో ఎల్.కె.జి చదువుతోంది.

ఉదయం ఇంటి నుంచి బయలుదేరేటప్పుడు వాళ్ళ నాయనమ్మతో 'బస్సు దగ్గరకి నువ్వు రావద్దు-నేనే వస్తాను' అంది.

సరస్వతి అలాగే అని తలూపింది.

'నాకు ఈ రోజు నూడిల్స్ కావాలి'



'అలాగే పంపిస్తాను'

అప్పుడే భుజం మీద తగిలించుకున్న ఆ బ్యాగ్‌ను చూస్తే హిమాలయ పర్వతాలు అధిరోహించడానికి వెళుతున్న ఓ బాల యోధురాలిలా అనిపించింది.

చంద్రమండలం మీద అడుగు పెట్టిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ వారసురాలు కనిపించింది - సాన్విలో.

కోడలు జయ 'టైమయ్యింది బస్సు వచ్చేస్తుంది' అంటూ హెచ్చరించింది.

'బై నానీ, బై తాతారూ' అంటుంటే, ఈ చిన్నారికి అప్పుడే ఇన్ని బరువులా అనే బాధ.

కళ్లముందే జయతో కదిలి వెళ్లిపోయింది.

అప్పటిదాకా సాన్వి అల్లరితో మారుమ్రోగిపోయిన ఇల్లంతా ఒక్కసారిగా నిశ్శబ్దం అయిపోయింది.

నేను - సరస్వతి నిశ్శబ్దానికి అలవాటు పడిపోయాం.

ఇప్పుడా నిశ్శబ్దంలో ఆనందమేం కనిపించడం లేదు.

రోజూ మధ్యాహ్నం మూడున్నరకి ఇంటికి వచ్చేస్తుంది. అప్పటికి జయ ఇంటికి రాదు. తను ఆఫీసు నుంచి వచ్చేటప్పటికి ఆరున్నర అవుతుంది. సందీప్ వచ్చేటప్పటికి ఏడు గంటలు. ఒకోసారి రాత్రి పది గంటలు దాటుతుంది.

సందీప్ మా రెండవ అబ్బాయి.

నేను - సరస్వతి తుమ్మపూడిలో వుంటున్నాం. ఎప్పటి నుంచో మమ్మల్ని రమ్మని గొడవ చేస్తుంటే ఇప్పటికి కుదిరింది.

తుమ్మపూడి విజయవాడ-తెనాలి మధ్య వుంటుంది. అక్కడ వాతావరణం చాలా ప్రశాంతంగా, హాయిగా వుంటుంది, ముఖ్యంగా నాకు.

అక్కడ 'సంజీవ్' అనే వ్యక్తి వుండేవారు. ఆయన చనిపోయి కూడా చాలాకాలం అయింది.

'సంజీవ్' కోసమే నేను 'తుమ్మపూడి' వెళ్లాను. అంతకు ముందు వారి గురించి వినటం తప్ప ప్రత్యక్షంగా చూడలేదు.

మొదటిసారి వారితో మాట్లాడినప్పుడు నా శేషజీవితం అక్కడే గడపాలనుకున్నాను. సరస్వతి కూడా అంగీకరించింది. 'సంజీవ్' గారితో ఒక్క సంవత్సరం అనుబంధమే. ఆయన వెళ్లిపోయారు.

మనుషులు ఇలా కూడా వుండవచ్చునా అనిపించింది, ఆయన్ను చూశాక. వారి నోటి వెంట ఓ పరుష పదం గాని, ఓ వ్యంగ్య పదం గాని వచ్చేది కాదు.

కొన్ని సంవత్సరాల ప్రయాణంలో 'సంజీవ్' గారు కలుసుకున్న మనుషులు - కొత్త వ్యక్తులు - ఆయన సృష్టించిన సాహిత్యం- అవన్నీ గమనించడం, వారితో భావాలు పంచుకోవడం నా అదృష్టం అనుకున్నాను.

'సంజీవ్' గారికి మరణం లేదు. అందుకే భౌతికంగా ఆయన 'తుమ్మపూడి'లో లేకపోయినా మాకు ఆ ఊరిని వదిలిపెట్టి రావాలనిపించలేదు.

ఇప్పుడు 'అరవింద్' అనే యువకుడు అదే ఊరిలో వున్నాడు. రెండు ఎకరాలలో వ్యవసాయం చేస్తుంటాడు. పెళ్లి చేసుకోలేదు.

బాగా చదువుకున్నాడు. సాహిత్యం-కళలు-తత్వ శాస్త్రం అంటే ప్రేమ. 'సంజీవ్' గారు మా ఇద్దరి మధ్య అదృశ్యంగా వుండి మమ్మల్ని బాగా పరిశీలిస్తుంటారని అనిపిస్తుంది. సుదీర్ఘంగా, విభిన్న విషయాల మీద మేం చర్చలు జరుపుతూ వుంటాం. అదే ఆనందం, కాలక్షేపం.

జీవితపు మహోన్నత పాఠం చివరి శ్వాస వరకు మనం చదవాల్సి వుంటుందని మాకు అర్ధమయ్యింది. జీవితమంటే అంతిమంగా 'కన్ఫెషన్' కావచ్చు.

* * *

సాన్వి బస్సు దగ్గరికి రావద్దని అన్నా, సరస్వతి మూడు గంటల నుంచి మెట్ల మీద నిలబడి ఎదురు చూస్తూనే వుంది. మెయిన్ రోడ్డు మీద బస్సు ఆగుతుంది. అక్కడ నుంచి చిన్న వీధిలో రెండు ఇళ్లు దాటితే సందీప్ వాళ్ల అపార్ట్‌మెంటు. ఇరవై అడుగుల రోడ్డే అయినా వాహనాలు బాగానే తిరుగుతుంటాయి.

చిన్నపిల్ల ఎలా వస్తుంది అని తన ఆరాటం. మూడున్నర కావటంతో తను రోడ్డు మీదకు వెళ్లి నిలబడింది. అక్కడే ఇంకెవరో తమ 'బాబు' కోసం చూస్తున్నారు. ఇంకో పది నిమిషాలు దొర్లిపోయాయి.

మలుపులో బస్సు కనిపిస్తుందేమోనని సరస్వతి చూస్తోంది. ఆమెలో కొద్దిపాటి అసహనం....

ఇంకో ఐదు నిమిషాలు గడిచిపోయాయి. 'హైదరాబాద్ అంటే ట్రాఫిక్. ఈ మహానగరంలో మనం వుండలేం' అంటుంది సరస్వతి.

చదువుకుంటున్న నేను కూడా లేచి వెళ్లాను. ఇంతలో బస్సు రావటంతో నేను వెనక్కి వచ్చేసాను.

మొన్న కూడా సాన్వి సరస్వతితో బస్సు దగ్గరకు రావద్దు అని చెప్పినా వెళ్లింది. బస్సు దిగగానే సీరియస్‌గా ముఖం పెట్టి పలకరించకుండా ముందుకు నడిచింది.

'ఆ బ్యాగ్ ఇలా ఇవ్వమ్మా' అంటే ఇవ్వలేదు.

'నేను రావద్దన్నాను కదా ఎందుకు వచ్చావు' అంది.

'బస్సులు, కార్లు తిరుగుతుంటాయి' అంటుంటే 'అయినా నేను వస్తాను' అని వచ్చేసింది. ఇంటిలోనికి రాగానే కొంచెంసేపు మాట్లాడలేదు.

సాన్విని చూస్తుంటే ఆ లేత ముఖంలో రకరకాల భావాలు కనిపించాయి.

'నేను ఇంటికి రాగలను' అనే ఆత్మ విశ్వాసం కంటే 'రోజూ నీవు వచ్చి తీసుకు వస్తావా' అనే ప్రశ్న నాకు కనిపించింది. అదీ నిజమే. మేము వెళ్లిపోతాం తరవాత తను ఒంటరిగా రావలసిందే. పక్కన కరుణ అత్తయ్య వుంటుంది. అమ్మ వచ్చే దాక అత్త దగ్గరే వుంటుంది.



పాలు తాగి, హోం వర్క్ చేస్తుంది. కొంచెంసేపు ఆడుకుంటుంది. తర్వాత పనిమనిషి వచ్చి స్నానం చేయిస్తుంది. అప్పటి నుంచి అమ్మకోసం ఎదురు చూస్తుంటుంది.

ఈ క్రమం ఆ పసిమనస్సు నుంచి తొలగలేదు. అంతే కాదు తన ఇంటి ముందుకు రాగానే ఒక్కదానివే వచ్చేసావా అని అడగటంలోని తృప్తేదో తనకు కావాలి.

'ఏవండీ' అంది కంగారుగా. అప్పుడు గమనించాను. సరస్వతి వెనక సాన్వి కనిపించలేదు.

'సాన్వి రాలేదు' అంది.

'రాకపోవటం ఏమిటి? ఎందుకు రాలేదు?'

'బస్సుబ్బాయి మధ్యలో నలుగురు పిల్లలు దిగారు. అందులో వుందేమో అంటున్నాడు. అతను ఈ రోజే కొత్తగా వచ్చాడంట' అంది. కొద్దిగా వణుకుతోంది.

నేను ఏం చేయాలా అని ఆలోచిస్తుండగానే సరస్వతి కరుణ దగ్గరకు వెళ్లిపోయింది.

'స్కూల్ వారికి ఫోన్ చేద్దాం' అంది కరుణ.

ఇద్దరూ వారి నెంబర్ కోసం ప్రయత్నం చేసారు. అది ఎక్కడుందో తెలియదు.

సరస్వతి నాకేసి నిస్సహాయంగా చూస్తోంది.

'సందీప్‌కి ఫోన్ చేయండి' అన్నాను.

అప్పటికప్పుడు సందీప్‌కి ఫోన్ చేసారు. వాడు ఏదో పని మీద ఉన్నాడు. నా దగ్గర నెంబర్ లేదు. జయని కనుక్కుని నేను స్కూల్ వారితో మాట్లాడతాను. మళ్లీ మీకు ఫోన్ చేస్తాను అని ఫోన్ పెట్టేశాడు.

ఇలా జరుగుతుందని ఎవరు మాత్రం అనుకుంటారు. సరస్వతికి హైదరాబాద్‌కి చెందిన వార్తలు విన్నప్పుడల్లా ఆ రోజంతా ఏదో పోగొట్టుకున్నట్లు వుంటుంది.

ఇప్పుడు పిల్లల్ని కిడ్నాప్ చేసే ముఠాలు, స్కూల్ దగ్గర జరిగిన యాక్సిడెంట్లలో చనిపోయిన పిల్లలు, అప్పటికప్పుడు కురిసిన వానలో ఎక్కడ డ్రైనేజీ గుంటలు వున్నాయో తెలియక కొట్టుకుపోయి విషాదాన్ని మిగిల్చిన చిన్నారులు గుర్తొచ్చి వణికిపోతుంది.

ఒకో క్షణం గడుస్తుంటే సరస్వతిలో ఆందోళన పెరిగిపోతోంది.

'స్కూల్ ఎంత దూరం? అన్నాను.

'దగ్గరే, కాకపోతే హైవే దాటాలి అది ఎప్పుడూ రష్‌గా వుంటుంది' అంది కరుణ.

'ఫర్వాలేదు. నేను వెళ్తాను' అన్నాను.

'నేను కూడా వస్తాను' అంది సరస్వతి.

'మీరు రోడ్డు దాటలేరు' అంది కరుణ.

అయినా సరస్వతి వినలేదు. ఇద్దరం హైవే మీదకి వచ్చాం. ఓ పక్కగా నడుచుకుంటూ వెళ్లాం. కాస్త దూరంలో స్కూల్ కనిపిస్తోంది.

రోడ్డు దాటాలి. ఓ మహా ప్రపంచాన్ని దాటాలి. కొన్ని వందల వాహనాలు అటూ ఇటూ పరుగులు తీస్తున్నాయి. స్కూల్ వారిని సరస్వతి విమర్శిస్తోంది.

'వేలకి వేలు ఫీజులు తీసుకుంటారు. ఆ పిల్ల వయసెంత? ఆ మాత్రం బాధ్యత లేదా?' ఇప్పుడు బాధ్యతల గురించి చర్చించే సమయం కాదు. రోడ్డు దాటాలి. సందీప్ ఇంటికి ఫోన్ చేసాడేమో? ఎక్కడన్నా నిలబడి సాన్వి హృదయవిదారకంగా ఏడుస్తోందేమో? ఈ సరికే నగర వీధులు దాటించి కిడ్నాపర్స్ తీసుకు వెళ్తున్నారేమో? ఆలోచనలకంటే వేగంగా వాహనాలు పరిగెత్తుతున్నాయి. మధ్యలో డివైడర్. రెండు కిలోమీటర్ల దూరం వరకు క్రాస్ చేయటానికి వీలు లేదు. రెండు ఆటోల్ని అడిగాను. రాను పొమ్మన్నారు.

ఇంక ఇలా నిలబడితే కాదు. 'నువ్వు ఇక్కడే ఉండు. నేను వెళ్లి వస్తాను' అన్నాను. దాదాపు కన్నీళ్లతో తలూపింది.

'హైవేని క్రాస్ చేయటం ఇటీవలి కాలంలో నేను సాధించిన మహత్తర విజయం' అనుకున్నాను.

స్కూల్ దగ్గరకెళ్లి 'సాన్వి ఎల్‌కెజీ చదువుతోంది. ఇంటికి రాలేదు. డ్రైవర్ మధ్యలో ఎక్కడో దించేసానని చెప్పాడు'. అని వాచ్‌మన్‌తో చెప్పాను.

అతను 'మీరెవరు?' అని అనుమానంగా అడిగాడు.

'సాన్వి తాతని'

ఇక్కడే వుండండి అని చెప్పి అతను ఎవరి దగ్గరకో వెళ్లాడు. ఇంకో అయిదు నిమిషాలు – అయిదు యుగాలు. లోపలికి వెళ్దామని బయలుదేరాను.

అప్పుడు కనిపించిన దృశ్యం చూసి కళ్ల వెంట నీళ్లు వచ్చాయి.

'సాన్వి' నడిచి వస్తోంది. ఆ కళ్లలో ఎలాంటి బెరుకూ లేదు.

'తాతారూ మీరు వచ్చారా– నానీ ఏది?' అని అడిగింది.

'బయట వుందమ్మా' అన్నాను.

ఆ తర్వాత నేను సాన్వి తాతనని వాళ్లు నమ్మటం – డ్రైవర్‌తో పాటు కండక్టర్ కొత్తవాడు కావటం వల్ల ఇద్దర్నీ మాత్రం ఎక్కించుకోకపోవటం, బోల్డన్ని సారీలూ! ఆ తర్వాత ఇద్దరం బయలుదేరాం.

సాన్వి వద్దంటున్నా వినకుండా ఎత్తుకున్నాను.

ఈసారి రోడ్‌ని ఎలా క్రాస్ చేయాలో తనే చెబుతోంది. క్షణాల్లో దాటిన అనుభూతి ... సరస్వతిని చూడగానే ఆమె మీదకు సాన్వి దూకేసింది. వాళ్లిద్దరి ఉద్వేగాలు చూడటం ఓ మహానుభూతి.

* * *

సాన్వి ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్నా తెలుగు చక్కగా మాట్లాడుతోంది. అంత చిన్న వయసులో ఆ ఉచ్చారణ, గలగల పారే నదిలా మాట్లాడటం, అప్పటికప్పుడు ప్రతిస్పందించటం నాకు ఆశ్చర్యం కలిగిస్తుంది.

ఒక్క సాన్వీనే కాదు ఇప్పటి తరం అలా వుంది.



రాత్రి తొమ్మిది గంటలు..

'ఇక నిద్రపోవాలి. రేపు ఉదయం స్కూల్‌కి వెళ్లాలి' అన్నాడు సందీప్ సాన్వీతో

అప్పటిదాకా జయకీ – సందీప్‌కి రెండు గంటల పాటు అందరం అనుభవించిన ఆందోళన గురించి సరస్వతి చెబుతూనే ఉంది. మధ్యలో సలహాలు ఇస్తోంది.

'టీవీ చూస్తాను' అంది సాన్వి

'లేదమ్మా నిద్రపోవాలి' అంది సరస్వతి.

'నానీ మీరు ఇంకా ఎన్ని రోజులు వుంటారు' అంది సాన్వి అకస్మాత్తుగా. సరస్వతి నాకేసి చూసింది.

అడిగిన తీరులో మీరు ఇక్కడే వుండకూడదూ అన్న అర్థింపు వుంది.

'ఉంటారులే, నువ్వెళ్లి పడుకోమ్మా' అన్నాడు సందీప్.

'తాతారూ మీరు కథ చెప్పాక పడుకుంటాను' అంది. సాన్వి కోసం నేను పాత కథలన్నీ బయటకు తీస్తున్నాను.

'సరే రామ్మా' అన్నాను. సాన్వి నా చిటికెన వేలు అందుకుని రెండడుగులు వేసి ఆగింది.

'మళ్లీ ఏమయింది' అంది జయ.

'నాన్నగారూ – మా టీచర్ ఫ్యామిలీ ఫోటో తెమ్మన్నారు' అంది.

'సరే తీసుకువెళ్దువు గాని' అన్నాడు.

అప్పుడు సరస్వతి అడిగింది. ఫ్యామిలీ ఫోటో అంటు ఎవరెవరుంటారు?

'నేనూ–మా అమ్మా–మా నాన్నా' అంది అదో ప్రశ్నా అన్నట్టు. ఒక్కసారిగా నిశబ్దం. సందీప్‌ని జయ, సరస్వతి నన్నూ చూస్తున్నారు. ఎవరికి మాటలు లేవు.

'రండి తాతారూ కథ చెబుదురుగానీ' అని నన్ను తీసుకువెళ్లింది సాన్వి.

* * *

**<u>సర్వ సాక్షి కథనం</u>**

'మమ్మీ' అని పిలిచింది కావేరి.

కావేరికి మూడున్నర సంవత్సరాలు. సాన్వితో పాటు 'భారతి' విద్యాలయంలో చదువుతోంది.

'డ్రెస్ చేసుకో.. బ్రెడ్ టోస్ట్ చేస్తున్నా' అంది శశికళ.

'నాకు లంచ్‌లో బాయిల్డ్ ఎగ్ కావాలి'

'టైమయింది. రేపు తీసుకువెళ్ళు'

'ఈరోజే...'

శశికళ టోస్ట్ చేయటం అయ్యాక కావేరి దగ్గరకొచ్చి 'అల్లరి చేయకూడదు. మార్నింగ్ చెబితే చేసేదాన్ని. పోనీ ఆమ్లెట్ వెయ్యనా?'

తల అడ్డంగా వూపింది.

'అయితే స్కూల్ మానేయ్' అంది కాస్త కోపంగా.

కావేరి మాట్లాడలేదు.

శశికళకు కూతుర్ని అలా చూడగానే జాలి అనిపించింది. దగ్గరకు తీసుకుని 'ఎగ్ రోజూ తింటాం కదా. రాత్రికి నేను వచ్చేటప్పుడు 'చికెన్ తందూరి' తీసుకువస్తాను. రోటీ చేస్తాను. ఇంకేమన్నా కావాలంటే చెప్పు. ఇద్దరం కలిసి డిన్నర్ చేద్దాం' అంది.

'సాన్వి బాయిల్డ్ ఎగ్ తెస్తానంది' బుంగమూతిపెట్టి చెప్పింది.

'అయితే షేర్ చేసుకోండి'

మళ్లీ తల అడ్డంగా వూపింది.

'సాన్వి నీ ఫ్రెండ్ కదా?'

'ఫ్రెండే'

'మరేమిటి ప్రాబ్లమ్?'

'నూడిల్స్ తెచ్చింది యస్టర్‌డే'

'నువ్వూ తీసుకెళ్లావుగా!'

'అందుకే...'

'ఇప్పుడర్థం అయింది. లంచ్‌కి ఏం తెచ్చుకోవాలో మీ ఇద్దరూ ముందే చెప్పుకున్నారన్నమాట. ఈరోజు నుంచి ఓ పని చెయ్యి రాత్రి నీకేం కావాలో చెప్పు. మార్నింగ్ తయారు చేస్తాను. ఈ ఒక్క రోజుకి ఎడ్జస్టయిపో బంగారు తల్లి' అంది.

కావేరి ఇంకా సమాధానపడలేదు.

శశికళకి కోపం అంతకంతకూ పెరుగుతోంది. అయినా నిగ్రహించుకుంటోంది. ఎప్పుడో ఓసారి చిరాకుపడి కోప్పడుతుంది కావేరిని. అప్పుడు మాట్లాడకుండా వెళ్లి తన గదిలో కూర్చుంటుంది. గదంతా చీకటిగా వున్నా లైట్ కూడా వేసుకోదు. కొంత సేపు చూసాక వెళ్లి అమాంతం ఎత్తుకుని గుండెలకు హత్తుకుంటుంది. అప్పుడు గుండెల మీద లేత చేతుల్తో కొడుతుంటే ఆ కోపానికి నవ్వు వస్తుంది.

అలా కొట్టి కొట్టి భుజం మీద వాలిపోతుంది.

'మనుషులు దేశాన్ని బట్టి వాతావరణం బట్టి మారుతుంటారనుకుంటాం. అయితే జీన్స్ ఎక్కడికిపోతాయి.మంచీ, చెడూ, తలతిక్కా, కోపం ఇంకా సవాలక్ష విషయాలు జీన్స్‌ని బట్టి వుంటాయి'.

ఆ మాటలు విన్నప్పుడు, గుర్తొచ్చినప్పుడు శశికళ ముఖ కవళికలు వేగంగా మారిపోతాయి. ముఖం ఎర్రగా కందిపోతుంది.

'నా కోపం నాది కాదా-నా సంస్కారం నాది కాదా-నా ఫీలింగ్స్ నావి కాదా
-అన్నీ జీన్స్‌లోనే వున్నాయా?' అనుకుంటుంది.

కావేరి అమ్మనే చూస్తోంది.



ఆలోచనల నుంచి బయటపడిన శశి అమాంతం కావేరిని ఎత్తుకుని గుండెలకు హత్తుకుంది.

ఈసారి చిన్నగా చెంప మీద కొట్టి 'బ్యాడ్ మమ్మీ' అంది. 'నీకు బాయిల్డ్ ఎగ్ ఇస్తే గుడ్ మమ్మీనయిపోతానా. ఒక్కరోజు నువ్వు అడిగింది ఇవ్వలేదు. రోజూ ఇవ్వకపోతే కదా బ్యాడ్ మమ్మీని అంది నవ్వుతూ.'

కావేరి మాట్లాడలేకపోయింది.

'కమాన్ బ్రెడ్ చల్లబడితే తినటం కష్టం. ఈ రోజుకి ఐయామ్ వెరీ సారీ. సారీ చెప్పాక మమ్మీని బాధపెట్టకూడదు' అంది.

కావేరి అప్పటికి శాంతించింది.

బ్రెడ్‌కి బటర్ రాసి దానిమీద జామ్ పూసి శాండ్‌విచ్‌లా చేసి అందించింది.

కావేరి రెండు చేతుల్తో పట్టుకుని కొరికింది. నాలికకి తీపి తగలగానే తన్మయత్వంతో కళ్లు మూసుకుంది. కావేరిని అలా చూడటం శశికి చాలా ఇష్టం.

'కమాన్ కమాన్ క్విక్' అంది వాచ్ చూసుకుంటూ. ఇద్దరూ బయలుదేరుతున్నారు. శశి హోండా ఏక్టివా బయటకు తీసింది. భుజానికి బ్యాగ్ తగిలించుకుని వచ్చింది కావేరి.

'సాన్వి కొత్త బ్యాగ్ కొనుక్కుంది మమ్మీ'

'నీదీ కొత్తదేగా'

'కలర్ ఇది కాదు మమ్మీ'

'ముందు బండెక్కరా తల్లీ' అంది. ఎక్కి కూర్చున్నాక

'అన్నీ సాన్విలా చేయాలంటే ఎలా? నువ్వు కావేరివి. కావేరి, సాన్వి ఒకటి కాదు. నువ్వు నువ్వే. తను తనే. అలా వుండాలి'. కావేరి తలూపింది.

హోండా ముందుకు కదిలింది. శశికి ఎందుకో సాన్విని చూడాలనిపించింది. క్లాసులో ఎంతమంది వున్నా సాన్వి గురించే చెబుతుంది కావేరి. ఒక్కో సారి చిన్న చిన్న కంప్లయింట్స్ కూడా చేస్తుంది. నేను వచ్చి మీ టీచర్‌తో మాట్లాడతాను అంటే శాంతిస్తుంది. తర్వాత ఆ విషయం మరిచిపోతుంది. హోండా వచ్చి స్కూల్ ముందు ఆగింది. అక్కడన్నీ కార్లు కనిపిస్తున్నాయి.

కొంత మంది ఆడవాళ్లు పిల్లల్ని దింపి జాగ్రత్తలు చెప్పి లోపలకి పంపిస్తున్నారు.

'ఈ రోజు నేను వచ్చేటప్పటికి సెవెనవుతుంది. బస్ దిగాక కేర్‌ఫుల్‌గా ఇంటికి వెళ్లు. ఆయా రాగానే స్నానం చేసి టీవీ చూడు. ఎర్లీగా రావటానికి ట్రై చేస్తాను' అంది. కావేరి తలూపి రెండడుగులు వేసి గుర్తొచ్చినట్టు 'శశి' దగ్గరకొచ్చి బుగ్గమీద ముద్దుపెట్టుకుని 'బై' అంది.

'బై' అని శశి ముందుకు కదలబోతుంటే

'మమ్మీ' అని పిలిచింది.

'మళ్లీ ఏమైంది?'

'మా టీచర్ ఫ్యామిలీ ఫొటో తీసుకురమ్మన్నారు' అంది.

'ఈరోజే ఇవ్వాలా?'

'ఏమో'

'సరే. ఇద్దాంలే' అని ముందుకు వెళ్లిపోయింది శశికళ.

**<u>కుటుంబరావు</u>**

సరస్వతి చాపవేసుకుని పడుకుంది.

బెడ్ ల్యాంప్ వెలుగు పడుతున్న గది- మా ఇద్దరి మనస్సుల్లోనూ చీకటే.

నిన్నటి నుంచి సాన్వి మాటలు మమ్మల్ని వెంటాడుతున్నాయి. ఇక్కడికి వచ్చిన దగ్గర్నుంచి సాన్వి-మమ్మల్ని అలరిస్తోంది. నేను మా పిల్లల బాల్యాన్ని అనుభూతి చెందలేకపోయాను. ఎప్పటికప్పుడు ఆర్థిక సమస్యలు, వాటి నుంచి ఎలా బయట పడటమా అని ఆలోచించేవాడ్ని. పిల్లలందరిని సరస్వతే పెంచింది. అందుకు ఎంత శ్రమ ధార పోసిందో-ఎన్నెన్ని కోరికల్ని తనలోనే దాచుకుందో నాకు తెలుసు నాకు మాత్రమే తెలుసు. ఇప్పటిదాకా 'తుమ్మపూడి' రోడ్లు - అక్కడి కాలువలు-ఆ చెట్లూ-అక్కడి మనుషులు ఎప్పుడన్నా విజయవాడ వెళ్లి కృష్ణని చూడటం, అరవింద్‌తో చర్చలు-'సంజీవ్ జీ'ని తలుచుకోవటం, ఆయన లాంటి వారిని చదువుకోవటం మించి చాలా కోల్పోయామనే ఆలోచన రాలేదు. ఈ ప్రపంచంలో గొప్ప పుస్తకం కన్నా-గొప్ప కళాఖండం కన్నా బాల్యం గొప్పది.

పసివాళ్ళను చూడటం - వారి హావ భావాలు గమనించటం వారితో మాట్లాడటాన్ని మించిన అద్భుతం ఇంకేమైనా వుందా అని ఇప్పుడనిపిస్తోంది. నాకు కథ చెప్పండని ఓ రోజు సాన్వి అడిగింది.

సాన్వికి నచ్చే కథ చెప్పటం నాకు సాధ్యమవుతుందా అనిపించే అనుభవం. మొదటి రోజు కథ వినిపించి 'కథ కంచికి - మనం ఇంటికి' అని ముగించాను.

'మనం ఇంట్లోనే ఉన్నాం కదా తాతారూ' అంది.

'కథ కంచికి వెళ్లిపోయింది' అన్నాను.

'కంచి అంటే'

అదో ఊరు. 'అయితే కథ కంచికే ఎందుకు వెళ్లాలి హైదరాబాద్ ఎందుకు వెళ్లకూడదు?' అంది.

కొద్ది సేపు మాట్లాడలేకపోయాను.

'కథ ఎక్కడికయినా వెళ్లొచ్చు' అన్నాను. అప్పటికి రాజీ పడుతుందని

'కంచికి వెళ్లకపోతే' సాన్వి అంది.

'ఈసారి చెబుతాను అనగానే ఏమీ అడగకుండా వెళ్లిపోయింది.

ఇంతకూ కథ కంచికి ఎందుకు వెళ్లింది? నాకు తెలియదు. అందరూ ఆ మాట అంటుంటారు కాబట్టి నేనూ అదే చెప్పాను. సాన్వి అడిగినట్లు కథ కంచికి వెళ్లకపోతే ఏమవుతుంది?

ఎప్పటికప్పుడు సశేషమా!



కంచికి వెళ్లేంత వరకూ కథ చెప్పాల్సిందేనా?

నిజానికి కథ ఇప్పుడు మొదలయింది. కుటుంబం అంటే సాన్వి - జయ-సందీప్‌లదేనా? అందులో మేం లేమా? కుటుంబం అంటే వంశ వృక్షం తెలిపే పట్టిక కాదు. ఆ విషయం నాకు తెలుసు.

అప్పుడప్పుడు పత్రికల్లో పదులు దాటి, వందల్లో వున్న ఒకే కుటుంబ సభ్యులతో కూడిన ఫొటోలు ప్రచురించటం నేను చూసాను.

అప్పుడు ఆనందం కలిగింది.

ఇంత మందిని ఒకే చోట కలిపి వుంచిన అంశమేంటి? వారందరికీ ఆస్తుల సమస్య లేదా? ఆలోచనల్లో, ఆచరణల్లో భిన్నత్వం లేదా? అయినా అందరూ కలసి ఎలా వుంటున్నారు? అదోకోణం. అసలు కుటుంబం అంటే సాన్వి చెప్పినట్లు ఇంత చిన్నదా? ఏ టీచర్ చెప్పారు? సందీప్ వాళ్లు చదువుకున్నప్పుడు కూడా అలా లేదే? ఇంతలోనే ఇంత మార్పా!

నేను రకరకాల చర్చల్లో పడి చాలా చిన్న చిన్న విషయాలను కూడా గమనించలేకపోయాను.

ఈ మధ్య కాలంలో నాకు చావు గురించిన ఆలోచనలు ఎక్కువగా వస్తున్నాయి. నా కళ్లముందే మిత్రులు రాలిపోయారు. రాలిపోతున్నారు. బంధువులు వెళ్లిపోయారు. ముఖ్యంగా చిన్నపిల్లలు కొందరు. యవ్వనంలోకి వచ్చి ఏమీ అనుభవించకుండానే ఇంకొందరు.

రాత్రి పడుకుంటే అలాంటివారే గుర్తొస్తారు. మనం బతికివుండి సాధించాల్సిందేముంది అనిపిస్తుంది. నా పిల్లలు ఎవరి బతుకులు వారు బతుకుతున్నారు. అందరూ మేం అనుకున్నట్లు లేరు. సరస్వతీ, నేనూ ఆ బాధను అధిగమించాం. ఎప్పుడో వస్తారు. ఒకటి రెండు రోజులుండి వెళ్లిపోతారు. ఈ 'తుమ్మపూడి'లో వుండి ఏం చేస్తారు. మా దగ్గరికి వచ్చేయవచ్చుగా అంటారు. ఇద్దరు పిల్లలూ.

'కదలలేని స్థితిలో ఎటూ మీ దగ్గరకే రావాలి. అప్పటి దాకా మమ్మల్ని ఇక్కడే వుండనీయండి'. అంటుంది సరస్వతి.

రెండు రోజులు కొత్త బంధాలు - పాతవే అయినా! వాళ్లు వెళ్లిపోయాక మళ్లీ మామూలే. కానీ మేమందరం ఒకే కుటుంబంకదా అనిపిస్తుంది. సాన్వికి అలా అనిపిస్తుందా? అనిపించకపోవటానికి కారణం ఎవరు? ఒకే కుటుంబంలో వందమందికి పైగా వున్న ఆ మహానుభావుడికి ఇలాంటి పరిస్థితి ఎదురయితే ఎలా అనుకుంటాడు?

మనమందరం మన వ్రేళ్లని మరిచిపోతున్నామా? మనసు అల్లకల్లోలంగా వుంది. పక్కకు చూసాను.

సరస్వతి లేచి కూర్చుంది.

'నిద్ర పట్టటం లేదా?' అన్నాను.

'మీకు మాత్రం నిద్ర పడుతోందా?' అంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=805**

* * *